ప్రజాశక్తి
సోమవారం 24 మార్చి 2025
5
కర్నూలు



పెద్దపాడు ఎస్‌సిలను కాపాడాలి

- గ్రామంలో కలుషితం లేని తాగునీరివ్వాలి
- సిపిఎం ప్రజాచైతన్య యాత్రకు స్థానికుల విన్నపం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 36 వార్డు పెద్దపాడులో సిపిఎం వార్డు కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు.ఎన్.గోపీనాథ్, కె.శ్రీనివాసులు, యేసురాజు, బట్టు మద్దిలేటి, వరలక్ష్మి, పి.నాగరాజు, పి .పరశురాముడు, ఎన్‌కె. మద్దిలేటి, స్థానిక కార్యకర్తలతో కలిసి సమస్యలను పరిశీలించుకుంటూ ప్రజలతో మాట్లాడారు. పెద్దపాడులో ఆక్రమణకు గురవుతున్న వడ్లోని వంక సమస్య వలన వర్షాకాలంలో వరద నీటితోమేము సర్వం కోల్పోతున్నామని సిపిఎం నాయకుల దృష్టికి చెప్పారు. చెత్త చెదారం, శిథిలమైన రోడ్లు, డ్రైనేజీ కాలువలు చూపించి ఎవరు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని చెప్పారు. వారానికి ఒకసారి మాత్రమే తాగేందుకు మున్సిపల్ వాటర్ వస్తున్నాయని, అవి కూడా బోర్ వాటర్ తో కలిపి రావడం వలన మేము అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు సిపిఎం ప్రతినిధి బృందానికి తెలిపారు. సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి.రాముడు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్‌లో విలీనమై 10 సంవత్సరాలు అవుతున్నా పెదపాడు గ్రామంలో తాగేందుకు రోజూ మంచినీరు ఇవ్వకపోవడం చాలా దారుణమని అన్నారు. మంచినీరు బోర్ నీళ్లు రెండు కలిపి ప్రజలకు ఇవ్వడం వలన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, ఈ వార్డుకు ప్రతినిధిగా ఉన్న డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక ప్రజలకు రోజు మున్సిపల్ వాటర్ అందించేందుకు కృషి చేయాలని కోరారు. వడ్లోని వంక స్థలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి పూడ్చి వేయడం వలన వర్షాకాలంలో ఎస్‌సి కాలనీ, ఎస్‌సి హాస్టల్లో, బీసీ హాస్టల్ తదితర ప్రాంతాలన్నీ జలమయం అవుతున్నాయన్నారు. దాని కారణంగా ప్రజలు సర్వం కోల్పోతున్నారని ఈ సమస్యపై కలెక్టర్ కమిషనర్ స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్లు శ్రద్ధ పెట్టి వడ్లోని వంక స్థలాన్ని ఆక్రమణ దారుల నుండి కాపాడాలన్నారు. వంకకు రెండు వైపులా ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. శిథిలమైన రోడ్లను వెంటనే నిర్మించాలని పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ప్రజలను అనారోగ్యాల బారి నుండి కాపాడాలన్నారు. ఎస్‌సి హాస్టల్ కు ప్రహరీ గోడ నిర్మించాలని, ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న కర్నూలు కార్పొరేషన్ ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక కార్యకర్తలు కృష్ణ, రమేష్, రాము, నాగార్జున, జి.మద్దిలేటి, ఆర్ కొండలయ్య, జి నాగరాజు, జి సుధాకర్, శీను, జి వెంకట్రాముడు, వీరేష్ తదితరులు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు టి.రాముడు

సామ్రాజ్యవాదం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం

- భగత్ సింగ్, రాజ్ గురు, సుఖుదేవ్ వర్ధంతిలో వక్తలు



మాట్లాడుతున్న టి.నరసింహ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

మతోన్మాద, కార్పొరేట్ కబంధ హస్తాల నుండి దేశాన్ని కాపాడుకుందామని ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ఆదివారం సిఐటియు, కెవిపిఎస్, డివైఎఫ్ఐ, ఐద్వా నగర కమిటీల ఆధ్వర్యంలో కర్నూలు ఓల్డ్ సిటీ జోహారాపురం షడ్రక్ నగర్ కాలనీ ఆఫీసు దగ్గర భగత్ సింగ్, రాజ్ గురు, సుఖుదేవుల 94వ వర్ధంతి కార్యక్రమాన్ని డివైఎఫ్ఐ నగర నాయకులు మధు అధ్యక్షతన నిర్వహించారు. యువకులు, ప్రజాసంఘాల నాయకులు కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి అమరవీరులకు నివాళు లర్పించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు, సిఐటియు నగర నాయకులు రంగస్వామి, నాగరాజు, కెవిపిఎస్ నగర అధ్యక్షులు ఆర్.రమణ, ఐద్వా నగర నాయకురాలు వేనమ్మ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల త్యాగాలను ఈ దేశం ఎప్పటికీ మరిచిపోదని, వారి ఆశయ సాధన కోసమే భారతీయులందరూ పనిచేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో తిప్పన్న, మధు, రవి మౌలాలి నూరువలి, కష్ణ, రాధా, విజయలక్ష్మి, విశ్వనాథం, మద్దయ్య, సంసోన్, ప్రవీణ్, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఎస్ఎన్ ఘన నివాళి

బ్రిటిష్ సామ్రాజ్యవాదం తుది ముట్టించుటకై 24 ఏళ్లకే నవ్వుతూ ఉరికంభం ఎక్కిన వీరుడు భగత్ సింగ్ అని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.నరసింహ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని ప్రొఫెషనల్ స్టూడెంట్స్ నెట్‌వర్క్ (పిఎస్ఎన్) ఆధ్వర్యంలో ఆదివారం కెకె భవన్‌లో నిర్వహించారు. నరసింహ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఇండియాలో పరిపాలన కొనసాగించడానికి వివిధ పద్ధతులను అనుసరించిందన్నారు. భగత్ సింగ్ మార్కిస్ట్ అవగాహనతో ఇండియాకు సంపూర్ణ స్వాతంత్రం కావాలని అంటే కార్మిక ఉద్యోగ రైతు కూలీల పరిపాలన చేసే రాజ్యాంగ ఉండాలని (సోషలిస్టు) అప్పుడు మాత్రమే భారతీయులకు నిజమైన స్వాతంత్రం వస్తుందని నమ్మారన్నారు. భగత్ సింగ్ పోరాడి సాధించిన ఆశయాలను కొనసాగించడమే నిజమైన అని తెలిపారు. కార్యక్రమంలో పిఎస్ఎన్ జిల్లా కన్వీనర్ అమర్, నాయకులు మనోహర్, శంకర్, రజాక్, తేజ పాల్గొన్నారు.

కర్నూలు హాస్పిటల్ : ప్రజాస్వామ్యవాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాటాల్లోకి రావాలని యుటిఎఫ్ జిల్లా నాయకులు హేమంత్, డివైఎఫ్ఐ న్యూ సిటీ కార్యదర్శి హుస్సేన్ బాష కోరారు. ఆదివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి సందర్భంగా కర్నూలు న్యూసిటి పరిధిలో శ్రీరామ్ నగర్‌లో నరేంద్ర అధ్యక్షతన, షరీన్ నగర్ లో ఇమ్రాన్ అధ్యక్షతన, ముజఫర్ నగర్‌లో విజయ్ అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డివైఎఫ్ఐ న్యూసిటీ కార్యదర్శి హుస్సేన్ బాష, యుటిఎఫ్ జిల్లా నాయకులు హేమంత్ మాట్లాడారు. దోపిడీ లేని సమాజం కావాలని, మతోన్మాదాన్ని అణిచివేయాలని సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాటంలో కలిసి రావాలని భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత పోరాటాల్లోకి రావాలని, దేశ భవిష్యత్తును మార్చే శక్తి యువతకు మాత్రమే ఉందని అన్నారు. ఆయా ఏరియాలలోని స్థానిక డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్తికొండ: ఈశ్వర్ రెడ్డి భవనంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి సిఐటియు కార్యదర్శి గోపాల్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.


భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటానికి, నివాళ్లులర్పిస్తున్న యుటిఎఫ్, డివైఎఫ్ఐ నాయకులు


పత్తికొండలో భగత్ సింగ్‌కు నివాళ్లుర్పిస్తున్న వెంకటేశ్వర రెడ్డి తదితరులు

డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా

- వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్
- ప్రజాశక్తితో విద్యుత్ ఎస్ఈ ఎం.ఉమాపతి



ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

వేసవిలో కోతలు లేకుండా అంతరాయం లేకుండా విద్యుత్తును అందిస్తామని ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ ఎం.ఉమాపతి తెలిపారు. వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్తును సరఫరా చేస్తామని పేర్కొన్నారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు..

జిల్లాలో విద్యుత్ శాఖలో ఎంత మంది పనిచేస్తున్నారు?

ఎస్ఈ : కర్నూలు జిల్లాలో 127 సబ్ స్టేషన్లు ఉన్నాయి. విద్యుత్ శాఖలో మొత్తం 1373 మంది పర్మినెంట్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కింద 1504 మంది పనిచేస్తున్నారు.

కర్నూలు జిల్లాలో ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి?

ఎస్ఈ : కర్నూలు జిల్లాలో 9,30,000 కనెక్షన్లు ఉన్నాయి. అందులో గృహవినియోగ కనెక్షన్లు 7, 07,000, కమర్షియల్ కనెక్షన్లు 96000, పరిశ్రమల కనెక్షన్లు 3500, వ్యవసాయ కనెక్షన్లు 1,00,000, విద్యుత్ దీపాలు, ప్రభుత్వ కార్యాలయ కనెక్షన్లు 1200 ఉన్నాయి.

స్మార్ట్ మీటర్లు ఎన్ని పెట్టారు?

ఎస్ఈ : 200 యూనిట్లకు పైగా వారికి 40 వేల వరకు స్మార్ట్ మీటర్లు పెట్టాము. వ్యవసాయ కనెక్షన్లకు మాత్రం స్మార్ట్ మీటర్లు ఉండవు.

2024-25 సంవత్సరానికి గాను వ్యవసాయ కనెక్షన్లకు ఎన్నిటికి డబ్బులు కట్టారు?

ఎస్ఈ : 2024 – 25 సంవత్సరానికి గాను 3063 కనెక్షన్లు కావాలని డబ్బులు కట్టారు. కనెక్షన్లకు కావాల్సిన మెటీరియల్ అందుబాటులో లేక అక్టోబర్ 2023 నుండి 7500 కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. 2024 – 25 సంవత్సరానికి గాను కనెక్షన్లు ఉండి అదనపు విద్యుత్తును వాడిన 700 మందికి ఎనిమిది లక్షల 50 వేల రూపాయలు, దొంగ కరెంటు వాడుకున్న వారికి రూ.19 లక్షలు జరిమానా విధించాం.

శిథిలావస్థకు చేరిన పాత స్తంభాల స్థానంలో కొత్తవి ఎప్పుడు పెడుతున్నారు?

ఎస్ఈ : కర్నూల్ నగరంలోని పాతబస్తీలో ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటివరకు 250 స్తంభాలను మార్చాం. మార్చి చివరి నాటికి అన్ని మార్చేస్తాం. అలాగే ఇండ్లకు దగ్గరగా విద్యుత్ తీగలు ఉంటూ వేలాడుతున్న వాటి స్థానంలో 25 కిలోమీటర్ల కేబుల్ వైర్‌ను మార్చాము.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే ఎన్ని రోజుల్లో మారుస్తున్నారు?

ఎస్ఈ : విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే పట్టణంలో 24 గంటలు, పల్లెల్లో 48 గంటల్లో పాత వాటిని తొలగించి కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం.

స్మార్ట్ మీటర్లు వద్దని ఇఆర్‌సికి ఎంతమంది అభ్యంతరాలు తెలిపారు?

ఎస్ఈ : స్మార్ట్ మీటర్లు వద్దని వినియోగదారుల నుండి ఎలాంటి అభ్యంతరాలు రాలేదు. కేవలం 50 మంది వివిధ సంఘాల ప్రతినిధుల నుండి అభ్యంతరాలు వచ్చాయి. అందులో ప్రధానంగా ప్రీపెయిడ్ వద్దు. పోస్ట్ పెయిడ్ ఉండాలని కోరారు.

సోలార్ విద్యుత్ కనెక్షన్లు జిల్లాలో ఎన్ని ఉన్నాయి? వాటి వల్ల ఉపయోగం ఏమి?

ఎస్ఈ : సోలార్ విద్యుత్ కనెక్షన్లు జిల్లాలో 320 ఉన్నాయి. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా గృహ వినియోగదారులకు మాత్రమే ఈ కనెక్షన్లు ఇస్తారు. రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని. విద్యుత్ బిల్లులు తగ్గించుకోవాలని సూచించారు. ఈ కనెక్షన్లు తీసుకున్నటువంటి వారికి ఇంటి పైకప్పు పై కనీసం 10 చదరపు మీటర్లు/100 చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకులో రుణాలు అందిస్తాయి. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు కోసం విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేయచ్చు. విద్యుత్ అధికారులు వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఎప్పటికప్పుడు ఎలాంటి సమస్య ఉన్న తమ పరిధిలో వెంటనే పరిష్కరించే దిశగా అప్రమత్తంగా ఉంటూ మంచి సేవలను అందిస్తున్నారు. గతంలో లాగా విద్యుత్ చెల్లింపు కేంద్రాల వద్ద వేచి ఉండి చెల్లించాల్సిన అవసరం లేదు. విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల చెల్లింపులకు ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చు. గూగుల్ పే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని మొబైల్ యాప్ ద్వారా బిల్లులు ఇంటి వద్ద నుండి చెల్లించే సౌకర్యం కూడా ఉంది. వినియోగదారులు కాలానుగుణంగా వచ్చే మార్పులను అనుసరిస్తూ తమ సమయాన్ని ఆదా చేసుకోవాలి. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ సంస్థ అభివృద్ధికి పాటుపడాలి.



నేడు విజయవాడలో ఆర్‌పిల ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మెప్మా ఆర్పీల సమస్యల పరిస్కారనికి ఈనెల 24న విజయవాడ అలంకార్ సెంటర్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని మెప్మా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎపి మెప్మా ఆర్పి ఉద్యోగుల సంఘం(సిఐటియు) జిల్లా కార్యదర్శి ఉమాదేవి నగర కార్యదర్శి, పి.రుద్రమ్మ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు కోరారు. ఆదివారం కార్మిక కర్షక భవన్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మెప్మా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, కాల పరిమితి సర్కులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. పని భారాన్ని తగ్గించాలని, మెప్మా ఉద్యోగులకు వేతనాలు పెంచాలని కోరారు. గ్రేడింగ్ విధానం రద్దు చేసి నెలకు రూ.పదివేలు గౌరవ వేతనం చెల్లించాలని కోరారు. సంఘ సభ్యుల ఫేస్ రీడింగ్ రద్దు చేయాలని, ఏ కారణంతో చనిపోయిన రూ.10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని మహిళా మార్టులో పొదుపు మహిళలు పెట్టిన పెట్టుబడులు తిరిగి సభ్యులకు చెల్లించాలన్నారు. రాపిడ్ ఆటో, స్కూటీల టార్గెట్స్ ఆపాలని, 5 సంవత్సరాలకొక సారి మారే ప్రతినిధులు ఆర్పీల ను తొలిగించే ఆలోచన విరమించుకోవాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులను ఆపాలని కోరుతూ చేసే ధర్నాలో ఆర్‌పిలు కర్నూలు జిల్లానుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



మురుగు కాల్వలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

తాగునీటి సమస్యను పరిష్కరించండి

- ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం నాయకులు వినతి

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ లోని ఎస్‌సి కాలనిలో తాగునీరు, డ్రెయినేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ప్రాంతీయ నాయకులు జె.మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరు, సిబెళగల్ మండలాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రజాచైతన్య యాత్రలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేశారు. సిబెళగల్ ఎస్‌సి కాలనీలో డ్రెయినేజీ, తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు సిపిఎం నాయకుల దృష్టికి తెచ్చారు. ఇందులో సిపిఎం మండల నాయకులు, కార్యకర్తలు సుందరాజు, చిరంజీవి, ప్రవీణ్, నాగేష్, సంటెన్న, భాస్కర్ తదితరుల సమక్షంలో వీధుల్లో తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబెళగల్ రిజర్వాయర్ ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా చేసి, సి బెళగల్ కొండలకు రాయల్టీ కేంద్రంగా చేయాలనీ అన్నారు. పల్లె రోడ్లు పురోభివృద్ధితో మండల కేంద్రానికి అనుసంధానం చేసి, కస్తూరిబాగాంధీ స్కూలు నుంచి మోడల్ స్కూల్ వరకు రోడ్డు విస్తరణ డివైడర్ వేసి ట్రాఫిక్ నియంత్రణ చేయాలన్నారు.అంతేకాకుండా సిబెళగల్ లో డిగ్రీ, జూనియర్ , పాలటెక్నికల్ కాలేజీలు నెలకొల్పాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో 100 పడకల సౌకర్యం కల్పించి మండలంలో అనేకం ప్రజాసమస్యపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-తుగ్గలి


జొన్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళన ఆరవ క్లాస్ నుండి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 1982-1987 వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం అని గుర్తు చేసుకున్నారు. ఆనందం, బాల్యం, గతస్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో జొన్నగిరి జిల్లా పరిషత్ స్కూల్ అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ హోదాల్లో ఉంటూ కలిశారు. వచ్చిన పూర్వ విద్యార్థులు జొన్నగిరి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో గురువులు శివరాంరెడ్డి, ఎన్ ప్రసాద్, శాలువాలు కప్పి సన్మానించారు.

అంబేద్కర్‌ను అవమానించిన దుండగులను శిక్షించాలి

- కెవిపిఎస్ డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

తూర్పుగోదావరి జిల్లా దూబచర్ల గ్రామంలో అంబేద్కర్‌కు చెప్పుల దండ వేసి అవమానించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నీళ్లతో శుభ్రం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌జి.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్‌బాబు మాట్లాడారు. మనువాద చీకట్లను చీల్చిన బహుజన జ్ఞాన శిఖరం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అనేక చోట్ల అవమానాల పాలు చేస్తున్నారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం తూర్పుగోదావరి జిల్లాలోని ఎస్‌సి నియోజకవర్గ పరిధిలో ఉన్న దూబచర్ల గ్రామంలో చెప్పులదండతో అవమానించారన్నారు.రాష్ట్రంలో అనేక చోట్ల ప్రాణం లేని విగ్రహాలపై పాసవికంగా దాడి జరిపి కాళ్ల చేతులు విరగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కొందరికే సొంతమైన ఆస్తులను, హక్కులను, గౌరవాన్ని అందరికీ పంచాలన్న అంబేద్కర్ అంటే ఆధిపత్య వర్గాలకు మనువాదులకు గిట్టదన్నారు. అంబేద్కరుకు అవమానించినంత మాత్రాన జ్ఞానం వికసించడం ఆగిపోదన్నారు. అంబేద్కర్‌పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి.విజయమ్మ, జిల్లా నాయకులు ఎన్.చక్రపాణి, కర్నూలు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, కల్లూరు మండల కార్యదర్శి మదన గోపాల్, గూడూరు మండల కార్యదర్శి నాగరాజు, కోడుమూరు మండల నాయకులు ప్రకాశం, చర్మకారుల సంఘం నాయకులు రాజు, కెవిపిఎస్ నాయకులు ప్రదీప్, రామచంద్రుడు, ఆంజనేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎండి ఆనంద్‌బాబు


క్రీడాపరికరాలు, పండ్లు అందజేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- డాక్టర్ శంకర శర్మ

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రముఖ గాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. ఆదివారం ఆయన విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు క్రీడా పరికరాలను, టోపీలు, పండ్లు అందజేశారు. క్రీడల్లో పాల్గొంటే కలిగే ప్రయోజనాలను డాక్టర్ శంకర్ శర్మ వివరించారు. క్రీడల వలన ఆరోగ్యంతో పాటు దేశాభిమానం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ఊబకాయం ప్రమాదకరంగా ఉందని, దాని నివారణకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. చిన్నారులు తెల్లవారుజామున నిద్ర లేస్తే వారికి సమయం కలిసి వస్తుందని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఉదయం మాత్రమే క్రీడాకారులు ప్రాక్టీసు చేసుకోవాలన్నారు. వ్యాయమం చేయడం వల్ల మంచి హార్మోన్లు విడుదల అవుతాయన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ చేతిలో మీడియా

- మీడియా స్వేచ్ఛలో భారత్ అధమ స్థానం
- రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత మీడియాదే
- యుజెఎఫ్ విస్తృతస్థాయి సమావేశంలో హైకోర్టు న్యావాది జయరాజు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మీడియా స్వేచ్ఛను కాపాడడంలో భారతదేశం ప్రపంచంలో అధమ స్థానంలో ఉందని ఇది అత్యంత దయనీయమైన పరిస్థితి అని సీనియర్ హైకోర్టు అడ్వకేట్ వై. జయరాజు అన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్తు ప్రాంగణంలోని ఎంపిపి సమావేశ మందిరంలో యునైటెడ్ జర్నలిస్టు ఫోరం (యుజెఎఫ్) విస్తృస్థాయి సమావేశంలో అత్యంత ఉత్సాహ వాతావరణంలో నిర్వహించారు. అంతకు ముందుగా జర్నలిస్టులు కిసాన్ ఘాట్ నుంచి రాజు విహార్ సెంటర్ మీదుగా జిల్లా పరిషత్తు వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. యుజెఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి జి.మునిస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులు వై.జయరాజు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బడేసాహెబ్, అధ్యక్షులు బీడీ సుధీర్ రాజు, సీనియర్ జర్నలిస్టు పానుగంటి చంద్రయ్య, అడ్వకేట్ లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడారు. దేశంలో ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారిదిగా మీడియా పనిచేస్తుందన్నారు. అలాంటి మీడియాను ముందుకు నడిపించే ఇంధనంగా జర్నలిస్టులు పనిచేస్తున్నారన్నారు. రోజురోజుకు మీడియా శక్తి విస్తరిస్తోందన్నారు. మీడియా పట్ల జరుగుతున్న దాడులు ఆందోళనను కలిగిస్తున్నాయన్నారు. ప్రపంచంలో మీడియా స్వేచ్ఛను కాపాడటంలో అత్యంత అధమ స్థానంలో భారత్ నమోదయిందన్నారు. అందులో భారత్ 161వ స్థానంలో నిలిచిందని అన్నారు. దేశంలో కార్పొరేట్ల చేతుల్లో మీడియా బందీ అయిందన్నారు. దేశంలో సాగుతున్న మూఢ విశ్వాసాలను ప్రశ్నించే మీడియా సంస్థలపై, మతతత్వ శక్తులు దాడులకు తెగబడుతున్నాయని అన్నారు. రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ సమాజం లౌకిక తత్వాన్ని, పౌరుల హక్కులనుకాపాడాల్సిన పాలకులు వాటిని నిర్వీర్యం చేసే దిశగా దిగజారుతుందన్నారు. తెరచాటున మతతత్వ ఎజెండాను అమలు చేసే కుట్రలను బయటికి జర్నలిస్టులు తీయాలని, దాని ప్రమాదాలను ఎండగట్టాలన్నారు. సమాజ సంపదపై అందరికీ సమానహక్కు ఉన్నప్పటికీ అది కేవలం 10 శాతం మందికే దక్కిందని, 90 శాతం మందికి దూరమైందన్నారు. 90 శాతం మంది ప్రజల కళ్ళు చెవులుగా మీడియా నిలవాలని అన్నారు. ప్రతి వార్తా ప్రజల కోసమై ఉండాలన్నారు. అలాంటి ఆశయాలతో ముందుకు వచ్చిన యునైటెడ్ జర్నలిస్టు ఫోరం కృషి అభినందనీయమన్నారు. సమాజాన్ని మార్చే శక్తులు జర్నలిస్టులు అని అన్నారు. కార్యక్రమంలో యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, చిన్న రామాంజనేయులు, తదితరులు పలు సూచనలు చేశారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

యునైటెడ్ జర్నలిస్టు ఫోరం జిల్లా నూతన కమిటీని జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం ప్రింట్ మీడియా కమిటీ జిల్లా గౌరవ అధ్యక్షులుగా యూసఫ్ ఖాన్, అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.చంద్రమోహన్, కోశాధికారి సంధ్య ప్రసాద్, ఉపాధ్యక్షులుగా పరమేష్, సహాయ కార్యదర్శులుగా ఎంసీ వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్స్ వరప్రసాద్, వడ్డేమాన్ విజయ్ కుమార్, వారణాసి ప్రసాద్ తదితరులను ఎన్నుకున్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షులుగా విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కార్యదర్శిగా మెట్రో మధు, ఉపాధ్యక్షులుగా జీవి ప్రవీణ్ కుమార్, ఎమ్మిగనూరు రవిశంకర్ గౌడ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యుజెఎఫ్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు ఆసిఫ్, కిషోర్, గంగాధర్, నగర అధ్యక్షులు నాగేంద్రుడు, కోశాధికారి రాజశేఖర్, కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు లోకేష్ మధుసూదన్, నాయకులు కరణ్, వజ్ర రాజు, రాజశేఖర్, ఓర్వకల్లు మండల కమిటీ నాయకులు చిన్న స్వాములు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది వై.జయరాజు

ప్రింట్ మీడియా కార్యదర్శి,అధ్యక్షులు


డి.చంద్రమోహన్


డి.విద్యాసాగర్

ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు


జి.విజయ్ కుమార్


మెట్రో మధు

విప్లవ వీర యువ కిశోరాలకు ఘన నివాళి

ప్రజాశక్తి - ఆదోని

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 94వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 28 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వీరేష్, కార్యదర్శి నాగరాజు తెలిపారు. ఆదోని పట్టణంలోని తిక్క స్వామి దర్గా ఏరియా, పర్వతాపురం, మండగిరిలో విప్లవ వీర యువకిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి సభ నిర్వహించారు. డివైఎఫ్ఐ మాజీ డివిజన్ కార్యదర్శి లక్ష్మన్న, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వీరేష్ మాట్లాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దోపిడీ, పీడన, అణచివేత లేని సంపూర్ణ స్వతంత్రం కోసం, దేశ విముక్తి కోసం, సమసమాజ స్థాపన కోసం పోరాటం సాగించిన వీరకిషోర భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌లను 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం ఉరి శిక్ష పేరుతో హత్య చేసిందన్నారు. వారికి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మోహన్, నాగరాజు, చంద్, జామిర్ మహేష్, మంజు పాల్గొన్నారు

ఎమ్మిగనూరు : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల జీవితాలు నేటి విద్యార్థి యువతకు ఆదర్శం అని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, పట్టణ కార్యదర్శి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి డివైఎఫ్ఐ ఆఫీస్ నందు ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు రాము అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ రోజు రోజుకు పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, అవినీతి దేశాన్ని పట్టి పీడిస్తున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాద, మతోన్మాద వ్యతిరేక పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తామని తెలిపారు. దేశంలో లౌకికవాదం, సామ్యవాదం కోసం చివరి దాకా భగత్ సింగ్ నిలబడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ, గ్రూప్స్, పోలీస్ కానిస్టేబుల్, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు ఉదయ్, ఆటో భాష, వినోద్, పాల్గొన్నారు.



ఆదోనిలో భగత్‌సింగ్‌కు నివాళి అర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

దేవనకొండ: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల త్యాగాల స్ఫూర్తితో సమ సమాజం కోసం దోపిడీ లేని కులమత రహిత సమాజం కోసం పాటుపడదామని, సమాజాన్ని ముందుకు తీసుకుపోయే యువత ఐక్యం కావాల్సిన అవసరం ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి అశోక్ పేర్కొన్నారు. ఆదివారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక సిఐటియు కార్యాలయంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆ సంఘం పట్టణ నాయకులు నాయకులు నాగేంద్ర, పెద్దయ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటాలకు పూలమాలలను బలరాముడు, రాముడు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు రవి, లాలు, తిప్పన, హేమంత్, రవితేజ, బండ్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

పెద్దకడబూరు: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి దాయకమని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా నౌలేకల్ గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను డివైఎఫ్ఐ ముందుకు తీసుకెళ్తూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జి.రాజేంద్ర, సీనియర్ నాయకులు ఎం నరసింహులు. ఇ.వీరేంద్ర, జి.నరసింహులు. ఈ.ఈరప్ప, ఎం. పీరా, వి.వీరేష్, బి.బుజ్జి పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు లో భవగత్ సింగ్ నివాళి అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు

ఆర్‌డిఎస్ కుడికాలువకు మోక్షం ఎప్పుడు..?

-నిధులు సాధించలేని ఎమ్మిగనూరు, మంత్రాలయం ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి-

-సాగునీటి సాధన సమితి డిమాండ్ -రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

ఆర్‌డిఎస్ కుడికాలువకు మోక్షం ఎప్పుడు లభిస్తుందని సాగునీటి సాధన సమితి కన్వీనర్లు టీచర్ నాగన్న, బీసీ బతకన్నలు పేర్కొన్నారు. ఆదివారం సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుగా ఉండే నికరజలాలు ఆర్‌డిఎస్ కుడికాలువ నిర్మాణం చేపట్టి మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, ఎమ్మిగనూరు, గోనగండ్ల, సి బెలగల్, మండలాలకు సాగు, తాగునీరు అందించకుండా రైతులను కూలీలుగా మార్చి వలసలు వెళ్లేటట్లుగా ఎమ్మెల్యేలు పునుకుంటున్నారని, సిగ్గు శరం ఉంటే ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ,మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి రాజీనామా చేయాలన్నారు. అసెంబ్లీలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడిన మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. మీకే గనక ప్రజలు పక్షాన సానుభూతి అభివృద్ధి కోరుకుంటే అసెంబ్లీలో ఆర్‌డిఎస్ కుడికాలువ గురించి మాట్లాడి ప్రభుత్వం మెడలు వంచి నిధులు కేటాయించి పనులు త్వరగా చేయించేటట్లు చేయాలన్నారు. ఒకవేళ ప్రభుత్వం మీ ప్రతిపాదనలకు అంగీకరించకపోతే మీ పిలుపుమేరకు వేలాదిమందితో పాదయాత్ర అయినా చేసి కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్‌డిఎస్ నిర్మాణం చేపట్టాలన్నారు. లేని పక్షంలో మీ ఇండ్లను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘ నాయకులు, వామపక్ష పార్టీ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు దీక్షలకు మద్దతు తెలిపారు.



ఆర్‌డిఎస్ కుడికాలువ సాధన కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నాయకులు

చేయి తడపనిదే రెవెన్యూలో పని కాదు

- మండల మీట్ లో సభ్యుల ధ్వజం

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ మండల రెవెన్యూ కార్యాలయంలో ఏ పని జరగాలన్న చేయి తడపనిదే పని కావడం లేదని ఎంపిపి లక్ష్మీదేవి, పల్లెదొడ్డి ఎంపిటిసి తిమ్మప్ప, తెర్నేకల్ గ్రామ సర్పంచి అరుణ్ కుమార్, ఐరన్ బండ బి సెంటర్ ఎంపిటిసి కరివేముల సర్పంచులు ఆరోపించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి స్థలం సర్టిఫికెట్స్, సర్వే కొలతల, పాసుబుక్కుల మంజూరు తదితర వాటికి విఆర్ఒ నుండి తహశీల్దార్ వరకు పైసలిస్తేనే పని జరిగే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల కోసం తహశీల్దారును కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకుంటేనే లోపలికి పిలిచే పరిస్థితి ఉందన్నారు. ప్రజాస్వామ్య పాలనలో ఇలాంటి దుస్థితి ఉంటే ఎలా అని ఎంపిపి ప్రశ్నించారు. తెర్నేకల్, కరివేముల సర్పంచులు మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాలలో అంగన్వాడి కార్యకర్తల పనితీరు అధ్వాన్నంగా ఉందని, పనితీరు మార్చుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ దృష్టికి తీసుకెళ్లారు. సూపర్వైజర్ సాహిదా సమాధానం ఇస్తూ సక్రమంగా పనిచేయని కార్యకర్తలపై చర్యలు తీసుకుంటామన్నారు. గత 15 నెలల నుండి ఎంపిటిసిలకు జీతాలు లేవని, పల్లె దొడ్డి, దేవనకొండ ఎంపిటిసి తిమ్మప్ప, తపాల శ్రీనివాసులు ఎంపిపి దష్టికి తీసుకెళ్లారు. ఎంపిడిఒ సూర్యనారాయణ మాట్లాడుతూ ఎంపిటిసి జీతాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపామన్నారు. విద్యుత్ సమస్యలపై ప్రజాప్రతినిధులు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు తెలుపుతున్నప్పటికీ పరిష్కరించడంలో విఫలమవుతున్నారని, ప్రజా ప్రతినిధులను గుర్తించాలని తెర్నేకల్ ఎంపిటిసి నామాల శ్రీనివాసులు కోరారు. పొట్లపాడు సర్పంచి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పొదుపు సంఘాల బుక్‌కీపర్ పొదుపు గ్రూపు సభ్యుల రుణాల మంజూరు, చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడ్డాడని ఎంపిటిసి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఎపిఎం నరసన్న సమాధానం ఇస్తూ సంబంధిత బుక్కు కీపర్ పై చర్యలు తీసుకొని రికవరీ కట్టించామన్నారు. పశు వైద్యాధికారి అనిలా మాట్లాడుతూ పశు వైద్య కేంద్రానికి వెళ్లే దారిలో అపరిశుభ్రంగా ఉందని, వైద్య కేంద్ర సిబ్బంది ఉపయోగించే బాత్రూం కొందరు వ్యక్తులు తలుపులు విరగొట్టారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్ హౌసింగ్ ఎఇలు రవీంద్ర, మురళి, విజయ్, ఆదినారాయణ, ఎంఇఒ విజయనిర్మల, ఎపిఒ రాజు నాయక్ తమ శాఖ పరిధిలో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



- దేవన కొండ మండల మీట్ లో మాట్లాడుతున్న సభ్యులు

డ్రెయినేజీలో కూరుకు పోయిన సోషల్ వెల్ఫేర్ కార్యాలయం

- ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరులో అండర్ డ్రైనేజి చేపడుతామని డ్రైనేజిలో కూరుకు పోయిన అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ కార్యాలయం (ఏఎస్‌డబ్ల్యుఎస్)ను చూసైనా అధికారులకు, పాలకులకు కళ్ళకు కనబడలేదా అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు, సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి అన్నారు. ఆదివారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆలూరులోని మర్రి స్వామి మఠం, కోయ నగర్‌లో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ గతంలో 2014 టిడిపి ప్రభుత్వ హయంలో కేంద్ర నిధులు రూఅర్బన్ పథకం క్రింద నిధులు మంజూరు కాగా ఆలూరు పట్టణంలో అండర్ డ్రైనేజి నిర్మాణ పనులు చేపడుతామన్నా అధికారులు కాలయాపన చేసి ఉన్న నిధులను బాగున్నా సిసి రోడ్లపై రోడ్లు వేసి బిల్లులు దండుకున్నారే తప్ప డ్రైనేజి నేటికి సమస్యగానే మిగిలి పోయిందన్నారు. 15 రోజులైనా కాలనీలలో ప్రజలకు సరైన నీటి సౌకర్యం కల్పించ లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అనేక కాలనీలలో రోడ్లు, కరెంట్ పోల్స్ వీధిలైట్లు, కొట్టాలు వేసుకున్న వారికి పట్టాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామ పరిపాలన అధికారి, సర్పంచ్ సమన్వయ లోపంతో పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. ఈ నెల 25న ఆలూరు మండల కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుందని, ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆలూరు గ్రామపంచాయతీ కార్యాలయానికి తరలి రావాలని, ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం ఆలూరు ప్రాంతీయ కమిటీ నాయకులు కృష్ణ, ఈరన్న, మైన, పరమేష్ గౌడ్, అంజి తదితరులు పాల్గొన్నారు.



భూమిపుత్ర ఎరువులు అంటే రైతులకు నమ్మకం

- సర్పంచ్ దాసరి గోవిందరాజులు

ప్రజాశక్తి-చిప్పగిరి

భూమిపుత్ర ఫర్టిలైజర్ వారి ఎరువులు అంటేనే రైతులకు అపార నమ్మకం కలిగిందని, ఈ రోజున రాందేవ్ గ్రీన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి భూమిపుత్ర ఫర్టిలైజర్స్‌లో ఎరువులు కొన్న రైతులందరూ కూడా మంచి దిగుబడులు సాధించడమే ఇందుకు నిదర్శనమని సర్పంచ్ దాసరి గోవిందరాజులు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమిపుత్ర డీలర్లు ఉన్నత సమావేశం బెంగళూరులో నిర్వహించారన్నారు. ఈ సమావేశమందు భూమిపుత్ర ఎరువులపై రైతులకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టిన తర్వాత గ్రామాలలో సబ్ డీలర్లు వెళ్లి భూమిపుత్ర ఎరువులపై రైతులను అడిగి తెలుసుకోగా వారి నుండి సంతృప్తి కరమైన సమాధానాలు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి భూమిపుత్ర కు సంబంధించిన ఎరువులు రైతులందరికీ కూడా అందుబాటులో ఉండేలా చూడాలని భూమిపుత్ర ఎండి, దేవేంద్ర, సీఈఒ చిన్న నాగన్న, మేనేజర్ రామాంజనేయులును కోరారు. అనంతరం భూమిపుత్ర సంబంధించిన యాజమాన్యం సర్పంచ్ గోవిందరాజులను ఘనంగా సన్మానించారు. ఆర్ఎం తలారి రఘు, సబ్ డీలరు శేఖర్ పాల్గొన్నారు.



తాగునీటి సమస్య పరిష్కరించాలి

- ప్రజాచైతన్య యాత్రలో సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ, సంజీవ్ నగర్‌లో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పిపి గోవిందు, పట్టణ కమిటీ సభ్యులు రాముడు సురేష్, రమేష్, అబ్దుల్లా డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాచైతన్య యాత్ర నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాఘవేంద్ర కాలనీ ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నా అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని ఆరోపించారు. గతంలో సిపిఎం ఆధ్వర్యంలో రాఘవేంద్ర కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి రాఘవేంద్ర కాలనీలో పైప్ లైన్ నిర్మాణం టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలోనే పైప్ లైన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచినా ఇప్పటి వరకు తాగునీటిపై నిర్మాణం చేపట్టకపోవడం ప్రజలు నమ్మకాన్ని అధికారుల పట్ల కోల్పోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి పైప్ లైన్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సంజీవ్ నగర్, రాఘవేంద్ర కాలనీ, లక్ష్మీపేటలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. రాఘవేంద్ర నగర్‌లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మించాలని, అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు రాజు, రైతు సంఘం నాయకులు సుభాన్, బజారి, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎమ్మిగనూరు కాలనీల్లో సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ

- యువతకు స్ఫూర్తి : డిఎస్‌పి

ప్రజాశక్తి - ఆదోని

పేద ముస్లిం మైనార్టీ మహిళలకు సోషల్ వర్కర్ నూర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేయడం యువతకు స్ఫూర్తి అని డిఎస్‌పి హేమలత అన్నారు. ఆదివారం పట్టణంలోని బిస్మిల్లా ఫంక్షన్ హాల్‌లో 200 మందికి రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి హేమలత మాట్లాడుతూ నేటి సమాజంలో యువకులు ప్రజాసేవలో సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని, మనతోపాటు ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలన్న సదుద్దేశంతో సోషల్ వర్కర్ నూర్ అహ్మద్ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందించదగ్గ విషయం అన్నారు. ముస్లిం మైనార్టీ మహిళలు తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించేలా చొరవ చూపి, సమాజంలో జరుగుతున్న ఆన్లైన్ క్రైమ్ పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, మహిళలకు ఉపయోగకరమైన శక్తి యాప్ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. రెండవ పట్టణ సిఐ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు హుస్సేన్ బాషా మాట్లాడుతూ చిన్న వయసులో పెద్ద బాధ్యతగా తీసుకొని ధనవంతులు కూడా చేయలేని విధంగా మంచి మనసుతో తన కష్టార్జితంతో సోషల్ వర్కర్ నూర్ సేవా కార్యక్రమం చేపట్టడం యువతకు ఆదర్శం అని అన్నారు. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదోని డిఎస్‌పి హేమలత



గ్యాస్ సిలెండర్ పేలడంలో కూలిన ఇంటి పైకప్పు

వంట గ్యాస్ లీకై ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు మండల పరిధిలోని కురవల్లి గ్రామంలో ఇంట్లో వంట గ్యాస్ లీక్ అయి ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని రైతులు తెల్లవారిజామున ట్రాక్టర్‌లో గడ్డివాము తెచ్చేందుకు అటుగా వెళుతున్న వారికి వంట గ్యాస్ వాసన రావడంతో ఇంట్లో నిద్రపోతున్న గాయత్రి, గురుస్వామి దంపతులను లేపి మీ ఇంట్లో నుండి గ్యాస్ వాసన వస్తుందని తెలిపి వెళ్లగా నిద్రలో లేచిన గురుస్వామి అగ్గిపుల్ల గీయడంతో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చిందన్నారు. ఇద్దరు దంపతులకు, ఎనిమిదేళ్ల కొడుకు ధర్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఆదోనిలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. గురుస్వామి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇంటి గోడలపైకప్పు కూలిపోవడంతో కుటుంబం అంతా నిరాశ్రయులు అయ్యారని గ్రామ ప్రజలు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధితులకు మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఆన్‌లైన్ బెట్టింగు యాప్‌లతో జీవితాలు నాశనం

సిఐ రామాంజులు

ప్రజాశక్తి-మంత్రాలయం



ఆన్లైన్ బెట్టింగు యాప్‌లతో జీవితాలను శాశనం చేసుకోవద్దని సిఐ పి రామాంజులు యువతకు సూచించారు. ఆదివారం మంత్రాల యం పోలీస్టేషన్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ బెట్టింగుల కారణంగా అప్పుల పాలవడంతో పాటు పేదరికం లోకి వెళుతున్నారని హెచ్చరించారు. బెట్టింగులతో సమయం డబ్బులు వృథా చేసుకోకుండా ఉన్నతస్థాయికి చేరేందుకు ఆ సమయాన్ని , డబ్బులు వినియోగించుకోవాలని కోరారు. యువతను ఆకర్షించే ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండా లన్నారు. ఆర్థికంగా జీవితాలను నాశనం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రారంభంలో బెట్టింగు యాప్లను సరదాగా వినియోగించి, చివరకు వ్యసనంగా మారే పరిస్థితులకు చేరుకొంటార న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి బెట్టింగులకు అలవాటు పడిన వ్యక్తులు తమ ఆలోచనలన్నీ బెట్టింగు మీదనే పెట్టి, ఆర్థిక నష్టాలతో కుటుంబ సభ్యులతో గొడవలకు పాల్పడతారన్నారు. బెట్టింగులకు అలవాటుపడిన వ్యక్తులు కుటుంబ అవసరాలను నిర్లక్ష్యం చేస్తూ, సంపాదనంతా బెట్టింగుల్లోనే పోగొట్టుకొనే ప్రమాదం ఉందన్నారు. బెట్టింగులతో డబ్బులను పోగొట్టుకొని మానసిక ఒత్తిడికి గురవుతారని, నిరాశ, నిస్పృహ భావాలతో చివరికి ఆత్మహత్యా ప్రయత్నాలకు దారితీస్తాయని బెట్టింగులతో నిత్యం సమయాన్ని గడపడం వలన కుటుంబ సభ్యులు, స్నేహితులకు దూరంఅవుతారన్నారు. బెట్టింగు యాప్లను వినియోగించడం, ఆఫ్ లైను బెట్టింగులకు పాల్పడడం చట్ట విరుద్ధమన్నారు. ఎవరైనా బెట్టింగులకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తరహా కేసుల్లో నిందితులపై న్యాయస్థానాల్లో నేరం రుజువైతే జైలు శిక్షలు, పెద్ద మొత్తంలో జరిమానాలు తప్పవన్నారు. ఆన్‌లైను లేదా ఆఫ్‌లైన్ బెట్టింగులకు పాల్పడేవారి సమాచారాన్ని డయల్ 112/100 లేదా 91210115కి అందించాలని కోరారు.

అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

- ఎస్‌సి సెల్ అధ్యక్షులు దావీదు

ప్రజాశక్తి-నందవరం

అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని హోలహర్వి టిడిపి నాయకులు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు దావీదు అన్నారు. మిట్ట సోమపురం గ్రామానికి చెందిన వృద్ధురాలు భాగ్యమ్మ చేయి విరిగి ఎమ్మిగనూరు మెడికవర్ హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరారు. ఆమెకు ఆపరేషన్ చేయాలని,రక్తం అవసరం అని డాక్టర్లు చెప్పారని బాధితుల కుటుంబ సభ్యులు బ్లడ్ కోసం ఫోను ద్వారా అడిగారని దావీదు తెలిపారు. హోలహర్వి గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్‌కు విషయం చెప్పగా ఆయన రక్త దానం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాత ప్రేమ్ కుమార్ మాట్లాడారు. ఇప్పటివరకు వివిధ ఆరోగ్య పరిస్థితులలో ఉండి అడిగిన వ్యక్తులకు 14 సార్లు రక్తదానం చేశానన్నారు. ఆపదలో ఉండి అడిగిన వ్యక్తులకు ఎన్నిసార్లయినా రక్తదానం చేసి, వారి ప్రాణాలు నిలబెట్టడమే ధ్యేయంగా సేవ చేస్తానని తెలిపారు. రక్తం ఇచ్చిన ప్రేమ్ కుమార్‌కు బాధిత కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.



రక్తదానం చేస్తున్న ప్రేమ్‌కుమార్

26న మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

ప్రజాశక్తి - ఆదోని

ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆదోని పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికై ఈ నెల 26న సిపిఎం ఆధ్వర్యంలో జరుగు మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ముక్కన్న, తిప్పన్న, పట్టణ కమిటీ సభ్యులు వీరేష్, నాగరాజు కోరారు. ఆదివారం కల్లుబావి జ్యోతి బస్ భవన్‌లో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోనే మొదటి మున్సిపాలిటీ దాదాపు 160 సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని తెలిపారు. ఒకప్పుడు నిత్య కళ్యాణం పచ్చ తోరణం మాదిరిగా కలకలలాడుతూ రెండవ ముంబైగా ప్రసిద్ధిగాంచిన ఆదోని పట్టణంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వల్ల ఎన్నికైన ప్రజాప్రతినిధుల అశ్రద్ధతో ఉన్న పరిశ్రమలు మూతపడటంతో వేలాది మంది ఉపాధి కోల్పోయారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు పూర్తి అవుతున్నప్పటికీ పట్టణ సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. కావున పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



ధర్నా పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు


శృతి మించుతున్న డిజె శబ్ధాలు

- పరీక్షల సమయంలో విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి-వెల్దుర్తి

వెల్దుర్తిలో డిజె శబ్దాలు మితిమీరిపోతున్నాయి. రాత్రివేళల్లో భారీ శబ్దాలతో డిజెలు, బాణాసంచాలతో వీధుల్లో ఊరేగింపులు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఒకవైపు పెళ్ళిళ్ల సీజన్, మరోవైపు విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో శబ్ద కాలుష్యం మరింత ఆందోళన కలిగిస్తోంది. 'భారీ శబ్దాలు వెలువడుతుంటే చదువుకోవడం ఎలా? నిద్రకు దూరమై ఏకాగ్రత కోల్పోతున్నాం. పరీక్షలు సరిగా రాయలేకపోతున్నాం' అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సౌండ్స్ చేయకూడదనే నిబంధన ఉన్నప్పటికీ, ఎవరూ దానిని పట్టించుకోవడం లేదు. వీటిని నియంత్రించాల్సిన అధికారులు కూడా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


విద్యార్థులపై ప్రభావం



పరీక్షల సమయంలో రాత్రివేళల్లో డీజేల భారీ శబ్దాలతో విద్యార్థులు ఏకాగ్రత కోల్పోయి చదువుకోలేకపోతున్నారు. ఒత్తిడికి గురవుతున్నారు. నిబంధనల ప్రకారం ఊరేగింపులు తక్కువ శబ్దాలతో త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు సహకరించాలి.

ఎం.ఖాజా బేగ్, హిందీ ఉపాధ్యాయుడు, వెల్దుర్తి.


పోలీసుల హెచ్చరిక



నిబంధనల ప్రకారం ఊరేగింపులకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుంది. అనుమతి లేకుండా రాత్రివేళల్లో డీజేలతో భారీ శబ్దాలు చేసి ప్రజలను ఇబ్బందికి గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

: ఎస్ఐ జి. అశోక్ , వెల్దుర్తి.

ఆరోగ్యపరమైన సమస్యలు



డిజె శబ్దాల వల్ల చిన్నపిల్లలు, వృద్ధులు ఆందోళనకు గురై అనారోగ్యం పాలవుతారు. గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి గుండె పోటు వచ్చే అవకాశాలు ఎక్కువ. 25 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాలు విన్నట్లయితే వినికిడి సమస్యలతో పాటు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది.

- బాలచంద్రారెడ్డి , సూపరింటెండెంట్, సీహెచ్‌సీ, వెల్దుర్తి,

కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌లో సిఎంఇ వర్క్‌షాప్

రాయలసీమ వ్యాప్తంగా 140 మంది వైద్యులు హాజరు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చిన్న పిల్లల్లో ఒక్కోసారి అత్యవసర పరిస్థితులు ఏర్పడతాయని, వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే అత్యాధునిక చికిత్సలు చేయాల్సి ఉంటుందని సీనియర్ వైద్య నిపుణులు తెలిపారు. పిల్లల్లో ఎక్మో, సిఆర్ఆర్‌టి (కంటిన్యువ్ రీనల్ రీప్లేస్‌మెంట్ థెరపీ) లాంటి చికిత్సలు చేయాల్సి వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి విధానాలపై రాయలసీమ వ్యాప్తంగా ఉన్న పలువురు చిన్నపిల్లల వైద్య నిపుణుల కోసం కర్నూలు కిమ్స్ ఆస్పత్రి, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్‌పీడియాట్రీషియన్స్ (ఐఎపి) ఆధ్వర్యంలో ఆదివారం ఒక కంటిన్యువస్ మెడికల్ ఎడ్యుకేషన్ (సిఎంఇ) వర్క్‌షాప్ నిర్వహించారు. ఎక్స్‌ట్రా కార్పోరియల్ థెరపీస్ అంటే.. ఎక్మో, సిఆర్ఆర్‌టి, ఇంకా పలు రకాల చికిత్సా విధానాలపై అక్కడకు వచ్చిన చిన్నపిల్లల వైద్యులందరికీ సమగ్రంగా వివరించారు. దాంతోపాటు అత్యాధునిక పరికరాలు కూడా అక్కడకు తీసుకొచ్చి, వాటిపై ఎలా పనిచేయాలో తెలిపారు. ప్రత్యక్షంగా ఆయా పరికరాలను ఉపయోగించడం ద్వారా చిన్నపిల్లలు, శిశువులకు ప్రాణాపాయ పరిస్థితిలో అందించాల్సిన అత్యవసర వైద్య విధానాలపై సమగ్రంగా విశ్లేషించారు.



సిఎంఇ వర్క్‌షాపుకు హాజరయిన రాయలసీమ వైద్యులు

ఎక్మో అందించడంతోపాటు అందులో వస్తున్న అత్యాధునిక టెక్నాలజీలు, టెక్నిక్‌ల గురించి చెప్పారు. చిన్నపిల్లల్లో సిఆర్ఆర్‌టి చేయాల్సి వచ్చినప్పుడు కొత్త ప్రోటోకాల్స్ ఏవేవి వచ్చాయో, పరికరాలు ఏమి ఉన్నాయో కూడా తెలిపారు. ఇటీవలి కాలంలో చేసిన కొన్ని కేసుల గురించి, ఆ విషయంలో ఎదుర్కొన్న సవాళ్లు, విజయవంతంగా అయిన సందర్భాల గురించి కూడా సమగ్రంగా చర్చించారు. ముందుగా శనివారం ఒక రోజంతా ఆన్‌లైన్ లెక్చర్లు నిర్వహించిన తర్వాత ఆదివారం ప్రత్యక్షంగా వర్క్‌షాప్ ఏర్పాటుచేశారు. రాయలసీమ ప్రాంతంలో ఇలా చిన్నపిల్లల సమస్యల విషయంలో నిర్వహించిన మొట్టమొదటి సిఎంఇ ఇదే. ఐఎపి అధ్యక్షుడు డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, కార్యదర్శి డాక్టర్ వి. వీర రత్నాకర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ జె.ఎల్. ప్రకాష్ ఆనంద్ మాట్లాడారు. ఇంకా ఎపిఎంసి కాన్ఫరెన్స్ పరిశీలకుడు డాక్టర్ జి.సుధాకర్, కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి చెందిన డాక్టర్ పరాగ్ డెకాటే, డాక్టర్ చేతన్ ఆర్. ముందాడ, డాక్టర్ బాబు ఎస్.మదార్కర్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ సాహితి, డాక్టర్ అవినాష్ రెడ్డి, డాక్టర్ కల్యాణ్, డాక్టర్ సుమన్ తదితరులు అవగాహన కల్పించారు.

ఎపి నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నేరియన్స్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ గా వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు నగరంలోని వెటర్నరీ పాలి క్లినిక్ కర్నూలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరియన్స్ ఫెడరేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా కర్నూలు , నంద్యాల ఉద్యోగుల సర్వసభ్య సమావేశాన్ని జిల్లా చైర్మన్ జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ఫెడరేషన్ చైర్మన్ బి సేవా నాయక్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖలోని ప్రభుత్వ గుర్తింపు కలిగిన మూడు సంఘాలు వెటర్నరీ అసిస్టెంట్ అసోసియేషన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ , వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ పదవీకాలం పూర్తయినందున మూడు సంఘాలకు ఎన్నికలను నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెంట్ అసోసియేషన్ సంఘానికి ఎన్నికల అధికారిగా రాష్ట్ర అధ్యక్షులు యన్. రాఘవరావు సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర కోశాధికారి ఆర్. రవికుమార్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్‌కు ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవివి ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారిగా ఎం. తులసి కుమార్ సింగ్ , జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు ఎన్నికల అధికారిగారాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ విజయసారథి సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి ఎన్ రాజశేఖర్ వ్యవహరించారు. ఎన్నికల కార్యక్రమంలో అందరి సభ్యుల ఆమోదంతో మూడు సంఘాల నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నానరు. జూనియర్ వెటర్నరీ



వెటర్నరీ అసిస్టెంట్ అసోసియేషన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ , వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ల నూతన కార్యవర్గం

ఆఫీసర్స్ , వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా మూడవసారి జి.వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షులుగా జి బజారి,ఉపాధ్యక్షులుగా వై.జనార్దన్ రెడ్డి,కె. రాముడు , కె. వెంకటరమణయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్.రంగన్న జాయింట్ సెక్రెటరీలుగా జె.సులోచన, ఎంసి గంగ కోశాధికారిగా పిఎల్ చంద్ర యాదవ్ ఎన్నికయ్యారు. లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులుగా జిసి సుబ్బరాయుడు, అసోసియేట్ ప్రెసిడెంట్ గా భరత్ కుమార్ వైస్ ప్రెసిడెంట్లుగా జి.వీరేష్, బి.మద్దిలేటి,కె. రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా యు. అయేశ్వరి, జాయింట్ సెక్రటరీలుగా కె మద్దిలేటి,శ్రీదేవి కోశాధికారిగా యస్.రాజేష్ ఎన్నికయ్యారు. వెటర్నరీ అసిస్టెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్.స్రవంతి అసోసియేట్ అధ్యక్షులుగా ఎం.మద్దిలేటి వైస్ ప్రెసిడెంట్లుగా ఎం వెంకట సుధ, కే వీరేశ, కే మహమ్మద్ రఫీక్, ప్రధాన కార్యదర్శిగా ఎ.హనుమంతు, జాయింట్ సెక్రటరీ లుగా ఎ. రవీంద్ర కుమార్ ఇ. సాయికృష్ణ, కోశాధికారిగా బి. శశిధర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ బి.సేవా నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పాడి రైతుల జీవన ప్రమాణాలను పెంచడంలోముఖ్యపాత్ర వహిస్తున్న మా క్యాడర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గుంటూరు జిల్లా చైర్మన్ ఎ. రాజమోహన్ , కర్నూలు జిల్లా ఎపిఎన్‌జివోస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వి. జవహర్‌లాల్ , వైస్ ప్రెసిడెంట్ డి సాంబశివరెడ్డి, ఆర్‌వి రమణ, కోశాధికారి ఎం.భాస్కర్ నాయుడు ఆర్గనైజింగ్ సెక్రటరీ పి రామకృష్ణారెడ్డి జాయింట్ సెక్రటరీ వి.బలరామిరెడ్డి, ఏ.లక్ష్మీనారాయణ, కె. రాజశేఖర్ రెడ్డి,కె బాబు, కర్నూలు , నంద్యాల జిల్లాల నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నెరియన్స్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచండి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రైతాంగానికి నాణ్యమైన ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ డాక్టర్ ప్రవీణ్, కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్.వరలక్ష్మి డీలర్లకు సూచించారు. ఆదివారం ఆదోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరు సబ్ డివిజన్లోని విత్తన, ఎరువులు పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగుమందులు, విత్తన చట్టాలకు సంబంధించిన విషయాలు తీసుకోవలసిన జాగ్రత్తలను, నిర్వహించాల్సిన రికార్డులు, బిల్లు, స్టాక్ బుక్కులకు సంబంధించిన విషయాలను తెలిపారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల లైసెన్సులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం కర్నూలు విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైనదని రైతులకు విశిష్ట సేవలందించడానికి డీలర్లకు ఎన్నో మంచి విషయాలు తెలియజేశారని డీలర్లు తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమం కర్నూలు జిల్లాలోనే మొట్ట మొదటగా ఆరభించడం గురించి జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్ వరలక్ష్మి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కొనియాడారు. డీలర్లకు అనేక రకాలైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ డివిజన్ ఎడిఎ బలవర్ధిరాజు, మండల వ్యవసాయధికారులు సి.అశోక్ కుమార్‌రెడ్డి, పాపిరెడ్డి, జిల్లా సెక్రెటరీ దస్తగిరి రెడ్డి, ట్రెజరర్ రామకృష్ణ, ఎపి సీడ్ పెస్టిసైడ్ అండ్ ఫర్టిలైజర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అశోకనంద రెడ్డి, ఆదోని ప్రెసిడెంట్ ఎర్రిస్వామి వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్.వరలక్ష్మి

పాఠశాలకు స్థలం విరాళం

ప్రజాశక్తి -వెల్దుర్తి

వెల్దుర్తి లోని స్థానిక ఎబిఎస్ పాఠశాలకు 30 సెంట్ల స్థలాన్ని రూ.మూడు లక్షల నగదును గ్రామ పెద్దలు బొమ్మన నరేంద్ర నాథ్ రెడ్డి బొమ్మన దశరథరామిరెడ్డి వితరణ చేశారు. వారిని ఆదివారం సాయంత్రం గ్రామస్తులు పూలమాలలు శాలువాలతో సన్మానం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోధించాలని వారు ఆకాంక్షించారు. జడ్‌పిటిసి సుంకన్న, పెద్దన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- పత్తికొండ

పత్తికొండ పట్టణంలోని సాయిబాబా ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పత్తికొండ మాజీ ఎంపిపి నాగరత్న ప్రారంభించారు. ఆదివారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్యులు సురేష్ బాబు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 40 మందికి ఆపరేషన్ అవసరమని , విశ్వ భారతి ఆసుపత్రిలో ఆపరేషన్ చేసి ఇంటికి పంపిస్తామని డాక్టర్లు తెలిపారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య బంధించడమే ఆర్బిట్ లక్ష్యం

ఎంఆర్ఐ స్కానింగ్ అందుబాటులో

ప్రజాశక్తి-ఆదోని



ఆదోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. ఆదివారం ఆదోని పట్టణంలోని ఎస్‌కెడి కాలనీలోని ఆర్బిట్ డయాగ్నోసిస్ సెంటర్లో ఎంఆర్ఐ స్కానింగ్ విభాగాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శాంత, డాక్టర్ వినయ్, టిడిపి నాయకుడు పారిశ్రామికవేత్త శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. డాక్టర్ వినయ్ మాట్లాడుతూ ఎమ్మారై స్కానింగ్ కోసం బళ్లారి కర్నూలు ప్రాంతాలకు రోగులు వెళ్లే వారన్నారు. ఆ ప్రయాసం లేకుండా రోగులకు అందుబాటులోకి ఎమ్మారై స్కానింగ్ సేవలను తమ సెంటర్లో సరసమైన ధరలకు అందిస్తామని వివరించారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడారు మానవుని శరీరంలో ఎముకలు,నరాలు లో చిన్న లోపాలను కూడా ఎమ్మారై లో స్పష్టంగా కనబడతాయన్నారు. ఈ సదుపాయం ఇంతవరకు ఆదోనిలో లేకపోవడం వల్ల రోగులు ఎంతో ఇబ్బందులు పడేవారు అన్నారు. కర్నూలు కన్నా తక్కువ ధరకు సేవలు అందించాలని డాక్టర్లు కోరామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా సిటీ ఎమ్మారై స్కానింగ్ సదుపాయం కల్పించాలని, అసెంబ్లీలో కోరమని ఎమ్మెల్యే తెలిపారు. డాక్టర్లు మధుసుధాన్, సుకూర్, మంజుల, ఆర్బిట్ డయాగ్నిసిస్ మేనేజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పక్షవాతం బాధితునికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని 19,20 వార్డుల సిపిఎం వార్డ్ కమిటీ ఆధ్వర్యంలో బిటిఆర్ నగర్‌లో పక్షవాతం వచ్చి కాళ్లు చేతులు పడిపోయి మంచానికి పరిమితమైన షేక్.మహబూబ్ బాషకు సిపిఎం నగరకార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు, వార్డు కార్యదర్శి బి.రాధాకృష్ణ, వార్డుకమిటీసభ్యులు రూ.10000 ఆర్థికసహాయం అందించింది. నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. నరసింహులు, వార్డు కార్యదర్శి బి.రాధాకృష్ణలు మాట్లాడుతూ షేక్ మహబూబ్ బాషాకు సిపిఎం ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇచ్చారు. మహబూబ్ బాషా గౌండ వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాడు ఐదేళ్ల కిందట ఆయనకు పెరాల్సిస్ వచ్చి కాళ్లు చేతులు పనిచేయకుండా మంచానికే పరిమితం అయ్యాడు. వారి కుటుంబం గడవడమే చాలా కష్టంగా మారింది. కొద్ది రోజుల కిందట వారి కుటుంబం గడవడం కష్టంగా ఉందనిమందులు కొనుక్కోలేని స్థితిలో ఉన్నారని సిపిఎం వార్డు కమిటీకి తెలిసింది. తెలిసిన వెంటనే స్పందించిన సిపిఎం వార్డ్ కమిటీ షేక్.మహబూబ్ బాషా కు రూ.పదివేల ఆర్థికసాయం అందించాలని నిర్ణయించి ఆదివారం ఆయనకు అందజేశారు. దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే ఇలాంటి రోగులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి వారికుటుంబాన్ని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం వార్డు నాయకులు ఎస్.పెద్దమాలిక్, శ్రీనివాసులు, సుబ్బరాయుడు, సీతమ్మ, చిన్నమాలిక్, జయన్న, ఖాజా హుస్సేన్, సత్యనారాయణ, ఆటో శీను , అశోక్ డ్యాని, రాజు పాల్గొన్నారు.